## 142వ అధ్యాయం

## ١٤٢ بَـابُ اسْتِحْبَـابِ تَشْمِيـتِ الْعَاطِسِ إِذَا حَمِدَ اللهَ تَعَالَى وَكَرَاهَةِ تَشْمِيتِهِ إِذَا لَمْ يَحْمَدِ اللهَ تَعَالَى، وَبَيَـانِ آدَابِ التَّشْمِيـتِ وَالْعُطَـاسِ وَالتَّثَاؤُبِ

## తుమ్మినవ్యక్తి 'అల్‌హమ్దులిల్లాహ్' అంటే దానికి సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' అనాలి, 'అల్‌హమ్దు లిల్లాహ్' చెప్పకపోతే సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' చెప్పటం అవాంఛనీయం. తుమ్ము, దానికి సమాధానం, ఆవులింతలకు సంబంధించిన ఆదేశాలు

٨٧٨ ـ عن أبي هُرَيرَةَ رضيَ اللهُ عنهُ أن النبيَّ ﷺ قال: «إن الله يُحبُّ العُطَاسَ، وَيَكْرَهُ التَّثَاؤُبَ، فَإِذَا عَطَسَ أَحَدُكُمْ وَحَمِدَ الله تعالى كَانَ حَقّاً عَلى كُلِّ مُسْلِمٍ سَمِعَهُ أَنْ يَقُولَ لَهُ: يَرْحَمُكَ اللهُ، وَأَمَّا التَّثَاؤُبُ فَإِنَّمَا هُوَ مِنَ الشَّيْطَانِ، فَإِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فَلْيَرُدَّهُ مَا اسْتَطَاعَ؛ فَإِنَّ أَحَدَكُمْ إِذَا تَثَاءَبَ ضَحِكَ مِنْهُ الشَّيْطَانُ» رواه البخاري.

878. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : నిశ్చయంగా దేవుడు తుమ్మును యిష్టపడతాడు. ఆవులింతను ఆయన యిష్టపడడు. కనుక మీలో ఎవరయినా తుమ్మి 'అల్‌హమ్దులిల్లాహ్' అన్నప్పుడు, అది విన్న ప్రతి ముస్లిం దానికి సమాధానంగా 'యర్‌హముకల్లాహ్' అనాలి. ఇకపోతే ఆవులింత షైతాన్ మూలంగా వస్తుంది. కనుక మీలో ఎవరికయినా ఆవులింత వస్తే వీలైనంతవరకు దాన్ని ఆపటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే మీరు ఆవులించినప్పుడు షైతాన్ మిమ్మల్ని చూసి నవ్వుతాడు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

మనిషి తుమ్మినప్పుడు అతని మెదడు తేలికపడుతుంది. ఒళ్ళు నెమ్మదిస్తుంది. కనుక ఇది ఉత్సాహకర విషయమే. అందుకని తుమ్ము వచ్చినప్పుడు, 'అల్‌హమ్దు లిల్లాహ్' అంటూ దైవాన్ని స్తుతించాలని చెప్పబడింది. దీనికి భిన్నంగా ఆవులింత సోమరితనానికి, అలసత్వానికి ఆనవాలు. అందుకే దాన్ని అవాంఛనీయమైన పనిగా చెప్పబడింది. వీలైనంతవరకు దాన్ని ఆపుకోవటానికి ప్రయత్నించాలని తాకీదు చేయబడింది.

٨٧٩ ـ وعنه عن النبيِّ ﷺ قال: «إذا عَطَسَ أَحَدُكُمْ فَلْيَقُلِ: الحَمْدُ للهِ؛ وَلْيَقُلْ لَهُ أَخُوهُ أوْ صَاحِبُهُ: يَرْحَمُكَ اللهُ. فَإذَا قَالَ لَهُ: يَرْحَمُكَ اللهُ، فَلْيَقُلْ: يَهْدِيكُمُ اللهُ وَيُصْلِحُ بَالَكُمْ». رواه البخاري.

879. హజ్రత్ అబూ హురైరా (రజి) గారే చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీలో ఎవరయినా తుమ్మినప్పుడు 'అల్‌హమ్దు లిల్లాహ్' అనాలి. అది విన్న అతని సోదరుడు లేక మిత్రుడు అతనికోసం 'యర్‌హముకల్లాహ్' (అల్లాహ్ నీపై దయజూపుగాక!) అని ప్రార్థించాలి. ఎదుటి వ్యక్తి 'యర్‌హముకల్లాహ్' అనగానే, తుమ్మినవ్యక్తి అతణ్ణి, 'యహ్‌దీ కుముల్లాహు వ యుస్‌లిహు బాలకుమ్' (అల్లాహ్ నీకు సన్మార్గం చూపుగాక! నీ స్థితిని చక్కదిద్దుగాక!!) అని దీవించాలి. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ప్రజలు ఒకర్నొకరు ఏవిధంగా దీవించుకోవాలో, ఉపకారానికి బదులుగా ఏవిధంగా ఉపకారం తలపెట్టాలో ఈ హదీసులో వివరించబడింది. చూడటానికి ఇవి చాలా చిన్న విషయాలే అయినా ఆచరణలో మాత్రం ఇవి కొండంత ప్రభావాన్ని చూపిస్తాయి. వీటిని ఆచరించేవారి మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. పరస్పరం ప్రేమాభిమానాలు పెంపొందుతాయి. ముస్లింలు ఈ పసిడిపలుకులకు ప్రతిరూపాలుగా మారితే ఎంతబావుండు!

٨٨٠ ـ وعن أبي موسى رضي الله عنه قال: سمعتُ رسولَ اللهِ ﷺ يقولُ:

880. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ మూసా (రజి) తెలియజేశారు : మీలో

«إذا عَطَسَ أَحَدُكُمْ فَحَمِدَ اللهَ فَشَمِّتُوهُ، فَإِنْ لَمْ يَحْمَدِ اللهَ فَلا تُشَمِّتُوهُ» رواه مسلم.

ఎవరయినా తుమ్మి, 'అల్‌హమ్దు లిల్లాహ్' అని అంటే దానికి మీరు అతని శ్రేయస్సుకోసం ప్రార్థిస్తూ, 'యర్‌హము కల్లాహ్' అని అనండి. ఒకవేళ తుమ్మిన వ్యక్తి, 'అల్‌హమ్దు లిల్లాహ్' అనకపోతే మీరు కూడా 'యర్‌హముకల్లాహ్' చెప్పకండి. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)*

٨٨١ - وعن أنس رضي الله عنه قال: عَطَسَ رَجُلانِ عِنْدَ النبيِّ ﷺ فَشَمَّتَ أَحَدَهُمَا وَلَمْ يُشَمِّتِ الآخَرَ، فَقَالَ الَّذي لَمْ يُشَمِّتْهُ: عَطَسَ فُلانٌ فَشَمَّتَّهُ، وَعَطَسْتُ فَلَمْ تُشَمِّتْنِي! فَقَالَ: «هٰذَا حَمِدَ اللهَ، وَإِنَّكَ لَمْ تَحْمَدِ اللهَ». متفق عليه.

881. హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవ ప్రవక్త (సల్లం) సమక్షంలో ఇద్దరు వ్యక్తులు తుమ్మారు. ఆయన వారిలో ఒకరి కోసం ప్రార్థిస్తూ, 'యర్‌హము కల్లాహ్' అన్నారు. రెండో వ్యక్తి కోసం ప్రార్థించలేదు. అప్పుడు రెండో వ్యక్తి, "అతను తుమ్మితే తమరు అతని కోసం ప్రార్థించారు. మరి నేను తుమ్మినప్పుడు నా కోసం ఎందుకు ప్రార్థించలేదు?" అని దైవప్రవక్త (సల్లం)ను ప్రశ్నించాడు. అందుకాయన, 'ఆ వ్యక్తి అల్‌హమ్దు లిల్లాహ్ అంటూ దైవాన్ని స్తుతించాడు. కాని నువ్వు దైవాన్ని స్తుతించలేదుగా!' అని బదులిచ్చారు. *(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని సంస్కార ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)*

٨٨٢ - وعن أبي هريرةَ رضي الله عنه قال: كان رسولُ اللهِ ﷺ إذا عَطَسَ وَضَعَ يَدَهُ أَوْ ثَوْبَهُ عَلى فِيهِ، وَخَفَضَ - أَوْ غَضَّ - بِهَا صَوْتَهُ. شَكَّ الراوي. رواه أبو داود، والترمذي وقال: حديث حسن صحيح.

882. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) తుమ్మినప్పుడు ఎక్కువ శబ్దం రాకుండా నోటికి చెయ్యి అడ్డం పెట్టుకునేవారు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో బోధించబడినది మామూలు విషయం కాదు. చాలా ముఖ్యమైన విషయం. నలుగురిలో ఉన్నప్పుడయితే దీని ప్రాముఖ్యం మరింత పెరిగిపోతుంది. తుమ్ము వచ్చినప్పుడు నోటికి, ముక్కుకి చెయ్యిగాని గుడ్డగాని అడ్డం పెట్టుకోవాలి. దానివల్ల తుమ్ము మూలంగా వచ్చే శబ్దం తగ్గిపోతుంది. అంతేకాదు ఆ సమయంలో నోరు, ముక్కు నుంచి వచ్చే తుంపరలు జనం మీద పడకుండా ఉంటాయి. అదే గుడ్డ అడ్డం లేకుండా తుమ్మితే తుంపరలు మీదపడితే జనం అసహ్యించుకుంటారు. ఆ సమయంలో వెలువడే భయంకర శబ్దానికి ప్రక్కనున్నవారు వింతగా చూస్తారు. అలాంటి అవాంఛనీయ పరిస్థితి ఏర్పడకుండా ఉండాలంటే పై హదీసుని ఆచరించటం తప్పనిసరి.

٨٨٣ ـ وعن أبي موسى رضي الله عنه قال: كان اليهودُ يَتَعَاطَسُونَ عِنْدَ رسولِ اللهِ ﷺ، يَرْجُونَ أَنْ يقولَ لهم: يَرْحَمُكُمُ اللهُ، فيقولُ: «يَهْدِيكمُ اللهُ وَيُصْلِحُ بَالَكمْ». رواه أبو داودَ، والترمذي وقال: حديث حسن صحيح.

883. హజ్రత్ అబూ మూసా (రజి) కథనం : యూదులు దైవప్రవక్త (సల్లం) చేత 'యర్‌హముకల్లాహ్' అని చెప్పించు కోవాలన్న ఉద్దేశ్యంతో ఆయన సమక్షంలో తుమ్మేవారు. కాని దైవప్రవక్త (సల్లం) మాత్రం 'యహ్‌దీకుముల్లాహు వ యుస్లిహు బాలకుమ్' (అల్లాహ్ మీకు సన్మార్గాన్ని ప్రసాదించుగాక! మీ పరిస్థితుల్ని చక్కదిద్దుగాక!) అని ప్రార్థించే వారు. *(అబూ దావూద్, తిర్మిజీ - హసన్, సహీహ్)*

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సుననె తిర్మిజీలోని సంస్కార అధ్యాయం)*

٨٨٤ ـ وعن أبي سعيدٍ الخُدْرِيِّ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إذا تَثَاءَبَ أَحَدُكُمْ فَلْيُمْسِكْ بِيَدِهِ عَلى فِيهِ، فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ» رواه مسلم.

884. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా ఆవులించేటప్పుడు షైతాన్ వారి నోట్లోకి జొరబడతాడు. కనుక మీకు ఆవులింత వస్తే నోటికి చెయ్యి అడ్డం పెట్టుకోండి. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణం)*